# చదువులు నేర్చుకోండి సంస్కారం పెంచుకోండి

- బాలల్లారా రండి మీ కోసమే ఈ బడిబాట
- బూర్గంపాడు గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలురు) ఆధ్వర్యంలో ఘనంగా బడిబాట
- గ్రామాల్లో చైతన్య పరుస్తున్న ఉపాధ్యాయులు



**కొత్తగూడెం, జూన్07(కెరటం ప్రతినిధి)**

నేడు ప్రభుత్వం బడి ఈడు పిల్లలను బడిలో చేర్చుకొని వారి ఆర్థిక స్వావలంబన దిశగా పయనింపజేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాటను ప్రతి ఒక్కరు విజయవంతం చేసి విధిగా అందరూ భాగస్వాములు కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు గిరిజన ఆశ్రమ పాఠశాల(బాలురు) ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా బడిబాటను నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్చుకొని చదువులు నేర్చుకొని వారి తలరాతను మార్చుకోమని పల్లెలో ఉపాధ్యాయులు వినూత్న ప్రదర్శన చేపట్టారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుపై బూర్గంపాడు మండలంలోని ఇరవెండి శ్రీరాంపూర్, చింతకుంట గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బడికి దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న చిన్నారుల కోసమే ప్రభుత్వం ఈ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మీ చెంతకి ఉపాధ్యాయులు వస్తారని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య తో పాటు పౌష్టికాహారంను అందించి ఉచితంగా పాఠ్య పుస్తకాలు దుస్తులు అందిస్తారని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యాబోధనకు ప్రభుత్వ బడులే మార్గదర్శకమని చిన్నారుల తల్లిదండ్రులను చైతన్య పరిచారు. ప్రైవేటు బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు అంటూ ఖరీదైన విద్యాబోధన వెనక ఎన్నో కష్టాలు ఉంటాయని ప్రైవేటు పాఠశాలలో చేర్చి మీ బతుకులను ఇబ్బందులు గురి కావద్దని ఇలాంటి విద్యా భారం తల్లిదండ్రులకు కాకుండా ఉచితంగా అన్ని రకాల వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాల నమ్మాలని తెలిపారు. బడికి దూరమై బాల్యాన్ని బుద్ధి చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యాబుద్ధులు నేర్చుకొని సమాజానికి ఒక మంచి మార్గదర్శక కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రూప్లా, బాబురావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకరూప దుస్తులు కుట్టు పనులు పరిశీలన

**కొత్తగూడెం, జూన్07(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలంలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిణి సులోచన రాణి ప్రభుత్వంచే సరఫరా చేయబడిన, ప్రభుత్వ పాఠశాలలకు అందజేయబడిన టువంటి స్కూల్ పిల్లల ఏకరూప దుస్తులు చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంప్ స్కూల్ నందు నిర్ణయించబడిన కుట్టు మిషన్ల టైలర్ల వద్ద ఏకరూప దుస్తుల కుట్టు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన పాఠశాలలు పున: ప్రారంభమవుతున్న సందర్భంగా త్వరితగతిన ఏకరూప దుస్తులు కుట్టడం పూర్తిచేయాలని, కుట్టిన దుస్తులను సంబంధిత పాఠశాలలకు సకాలంలో చేరవేయాలని తెలియజేసినారు మరియు పాఠశాల లు జూన్ 12న ప్రారంభమవుతున్నందున గ్రామ పంచాయతీలు తమ పరిధిలో ఉన్నటువంటి అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్యం, పిచ్చి మొక్కల తొలగింపు, మరుగుదొడ్లు, మూత్రశాలలను శుభ్రపరచాలని ..పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలలను పారిశుద్ధ్యం పరంగా సిద్ధంగా ఉంచాలని తెలియజేశారు. అదేవిధంగా మిషన్ భగీరథ మొబైల్ యాప్ ద్వారా చేయబోవు సర్వేను గ్రామ పంచాయతీల వారీగా సకాలంలో పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకో గలరని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో వీరి వెంట మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.









## మల్లన్న విజయం పట్ల పేటలో సంబురాలు

**కొత్తగూడెం, జూన్07(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించటంతో అశ్వరావుపేట మల్లన్న టీం సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అశ్వరావుపేట పట్టణ ఎంపీటీసీ వేముల భారతీ ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్. నియోజకవర్గ అధ్యక్షుడు పంది ప్రసాద్ గౌడ్. మరియు ఉలవల శ్రీనివాస్ టీం సభ్యులు శ్రీనివాస్ పట్టణంలోని ప్రతి ఒక్క వాటర్ ని కలిసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న విజయంతో విద్యావంతులకు రానున్న రోజుల్లో ఎంతో మేలు జరుగుతుందని వారి తరఫున పోరాడడానికి సరైన ఆయుధాన్ని వెతికి ఓటు వేశారని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు.

## 9న జ్యునియర్ సివిల్ జడ్జి మోడల్ టెస్ట్

**కొత్తగూడెం, జూన్07(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 23న తెలంగాణ హై కోర్టు వారు నిర్వహించనున్న జ్యూనియర్ సివిల్ జడ్జి స్క్రీనింగ్ టెస్ట్ ను యువ న్యాయవాదులు విజయవంతంగా ఎదుర్కోవడంలో సహాయ పడేందుకు నమూనా మోడల్ టెస్ట్ ను కొత్తగూడెంలో ఈ నెల 9న నిర్వహింవహనున్నట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి. ప్రసాద రావు, రమేష్ కుమార్ మక్కడ్ తెలిపారు. ఏ.ఐ.ఎల్.యు. ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్ష, కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లా కేంద్రాల్లోని మోడల్ టెస్ట్ నిర్వస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొన దలచిన వారు తమతో పాటు కిలారు పురుషోత్తం రావు, పి.కిషన్ రావు, ఎస్. వెంకట నర్సయ్య, జె. శివారాంప్రసాద్‌లను సంప్రదించవల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.



## మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపిన నూకల

**కొత్తగూడెం, జూన్07(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించటంతో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తీన్మార్ మల్లన్నను కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్న విజయంతో విద్యావంతులకు రానున్న రోజుల్లో ఎంతో మేలు జరుగుతుందని వారి తరఫున పోరాడడానికి సరైన ఆయుధాన్ని వెతికి ఓటు వేశారని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.